**ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 09.06.2024** **సమయం: 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. NDA నేత నరేంద్ర మోదీ ఈ రోజు వరుసగా మూడవ సారి దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

2. సిక్కింలో గ్యాంగ్ టక్ లోని పాల్జర్ స్టేడియంలో రేపు ముఖ్యమంత్రిగా ప్రేమ్ సింగ్ తమంగ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.

3. అండర్ గ్రాడ్యుయేట్ - నీట్ లో 1500 మందికిపైగా అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చిన అంశాన్ని పరిశీలించేందుకు కేంద్ర విద్యాశాఖ నలుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసింది.

4. ఈరోజు పారిస్ తో జరిగే ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ – ఫైనల్స్ లో స్పెయిన్ కు చెందిన క్యార్లస్ అల్కరజ్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరేవ్ తో తలపడనున్నారు.

5. T-20 ప్రపంచ కప్ లో భాగంగా ఇండియా ఈ రోజు తన రెండవ మ్యాచ్ లో పాకిస్తాన్ తో తలపడనుంది.

---------------

## NEW PM- SWEARING-IN CEREMONY

ప్రధానమంత్రిగా నియమితులైన నరేంద్ర మోదీ ఈ రోజు వరుసగా మూడవ సారి దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి భవన్ లో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము కొత్త మంత్రిమండలి చేతకూడా పదవీస్వీకార ప్రమాణం చేయిస్తారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందని కోరుతూ రాష్ట్రపతి.... మోదీని ఆహ్వానించారు. ఈ సాయంత్రం 7గంటల 15 నిమిషాలకు ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుంది. మొన్న శుక్రవారం మోదీ రాష్ట్రపతిని కలిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత తెలిపారు. బీజేపీ అధ్యక్షుడ జె.పీ నడ్డా నేతృత్వంలోని ఎన్.డీ.ఏ ప్రతినిధి వర్గం కూడా రాష్ట్రపతిని కలుసుకుని నరేంద్ర మోదీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ నాయకునిగా ఎన్నికైనట్టు తెలియజేస్తూ... లేఖ అందజేశారు. ఎన్.డీ.ఏ భాగస్వామ్య పక్షాల మద్దతు లేఖలను కూడా రాష్ట్రపతికి అందజేశారు. పలువురు పొరుగుదేశాల నాయకులను, హిందూమహాసముద్ర ప్రాంతపు నాయకులను కూడా ప్రమాణస్వీకారోత్సవానికి ఆహ్వానించినట్లు మా విలేకరి తెలియజేస్తున్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణీల్ విక్రమ సింఘే, మాల్దీవుల అధ్యక్షుడు డా. మహ్మద్ ముయిజు, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ ఆఫీఫ్, బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా, మారీషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జుగనాథ్, నేపాల్ ప్రధానమంత్రి పుష్పకమల్ దహాల్ ప్రచండ, భూటాన్ ప్రధానమంత్రి షేరింగ్ తోప్గే తదితరులు ప్రమాణస్వీకారానికి హాజరౌతారు. మాల్దీవుల అధ్యక్షుడు, మారీషస్ ప్రధానమంత్రి ఈరోజు కొత్తఢిల్లీ చేరుకున్నారు. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి, సీషెల్స్ ఉపాధ్యక్షుడు ఇంతకుముందే విచ్చేశారు. **(NSD)**

----------

## PM - RAJGHAT

ఈ సాయంత్రం ప్రమాణ స్వీకారోత్సవ నేపథ్యంలో ప్రధానమంత్రిగా నియమితులైన నరేంద్ర మోదీ ఈ ఉదయం ఢిల్లీలోని రాజ్ ఘాట్ ను సందర్శించి మహాత్మాగాంధీకి, సదైవ్ అటల్ వద్ద - మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్ పేయికి శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ యుద్ధ స్మారకం వద్ద కూడా మోదీ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. **(NSD)**

----------

**SIKKIM-SWEARING**

సిక్కింలో గ్యాంగ్ టక్ లోని పాల్జర్ స్టేడియంలో రేపు జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా ప్రేమ్ సింగ్ తమంగ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రేపు సాయంత్రం 4 గంటలకు జరిగే ఉత్సవంలో మంత్రిమండలి కూడా ప్రమాణం చేయనుంది. గవర్నర్ లక్ష్మన్ ప్రసాద్ ఆచార్య పదవీ ప్రమాణం చేయిస్తారు. ఎస్.కె.ఎం అధినేత తమంగ్ రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ఈ సందర్భంగా గ్యాంగ్ టక్ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలన్నీ రేపు మూసివేస్తారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిక్కిం క్రాంతికారి మోర్చా - ఎస్.కె.ఎం మొత్తం 32 స్థానాలకు గానూ 31 శాసనసభ స్థానాల్లో విజయం సాధించింది. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ కు ఒక స్థానం మాత్రమే దక్కింది. ఆ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి పవన్ చాంమ్లింగ్ రెండు స్థానాల్లో పోటీ చేసి, రెండు చోట్లా ఓడిపోయారు. **(NSD)**

**----------**

**UP - PAPER LEAK LAW**

పేపర్ లీక్ కేసుల వ్యవహారాలు చూసేందుకు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ఒక కొత్త చట్టం తీసుకువస్తుంది. నిన్న రాజధాని లక్నోలో  నియామక సంస్థలకు చెందిన అధిపతుల ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.... పేపర్ లీక్స్ వంటి అరాచక కార్యకలాపాలను సహించేది లేదని, ఈ చర్యలకు పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అటువంటి నేరపూరిత కార్యకలాపాలను వెంటనే అణచివేసేందుకు కఠిన చట్టాలు అవసరం ఉందని తెలిపారు. నియామక పరీక్షల నిర్వహణ విధానాన్ని మెరుగుపరచేందుకు ఇకపై ప్రభుత్వ లేదా ప్రభుత్వ నిధులు పొందుతున్న విద్యాసంస్థలు పరీక్షా కేంద్రాలు నిర్వహించాలని, ప్రతి గదిలో సీసీ టీవీ కెమెరాలు ఉండాలని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వివరించారు.    **(NSD)**

**----------**

**NTA - NEET UG**

అండర్ గ్రాడ్యుయేట్ - నీట్ లో 1500 మందికిపైగా అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చిన అంశాన్ని పరిశీలించేందుకు కేంద్ర విద్యాశాఖ నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు

చేసింది. యూపీఎస్.సీ పూర్వ అధ్యక్షుని నేతృత్వంలో ఈ సంఘం పనిచేస్తుందని జాతీయ పరీక్షా సంస్థ **NTA** డైరెక్టర్ జనరల్ సుభోధ్ కుమార్ సింగ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వారంరోజుల్లో సంఘం తన సిఫార్సులను అందజేస్తుందని, గ్రేస్ మార్కులు పొందిన అభ్యర్థుల ఫలితాలు మారవచ్చునని **NTA** డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఈ నెల 4న మెడికల్, డెంటల్ కోర్సుల ప్రవేశ పరీక్ష ఫలితాలు వెల్లడించిన తరువాత ఇతర అభ్యర్థులు పలు అంశాలపై ఆరోపణలు చేస్తూ... తాజాగా మళ్ళీ పరీక్ష జరపాలని డిమాండ్ చేశారు. పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. **(NSD)**

**----------**

**RAMOJI RAO - LAST RITES**

నిన్న తెల్లవారుజామున హైదరాబాద్ లో కన్నుమూసిన ఈనాడు అధినేత రామోజీరావు అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వ అధికార లాంఛనాలతో కొద్దిసేపటి క్రితం ముగిసాయి. రామోజీరావు భౌతిక కాయాన్నిఈ ఉదయం ఊరేగింపుగా ఫిల్మ్ సిటీలోని అంత్యక్రియల స్థలానికి తీసుకువచ్చారు. ఆయన కుమారుడు కిరణ్, రామోజీ పార్థీవ శరీరానికి నిప్పంటించారు. తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పలువురు ఇతర ప్రముఖులు, ఈనాడు గ్రూప్ సంస్థల ఉద్యోగులు, ఆయన కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు హాజరయ్యారు. రామోజీరావు మృతికి సంతాప సూచకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈరోజు, రేపు సంతాప దినాలు పాటించాలని నిర్ణయించింది. ఆ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ భవనాలపైన జాతీయ పతాకాన్ని అవనతం చేస్తారు. అన్ని రకాల అధికారిక ఉత్సవాలను రద్దు చేశారు. **(NSD)**

**----------**

**WB – ARREST**

బంగ్లాదేశ్ అవామీ లీగ్ - ఎం.పీ అన్వరుల్ అజీమ్ అనర్ హత్య కేసుకు సంబంధించి మరోక ప్రధాన నిందితుడ్ని పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. అన్వరుల్ అజీమ్ గత నెల కోల్ కతాలో ఒక ఫ్లాట్ లో చనిపోయినట్లు గుర్తించారు. అరెస్టైన వ్యక్తి బంగ్లాదేశ్ లోని బోళా జిల్లా బుర్హానుద్దీన్ కు చెందిన సియామ్ హుసేన్ అని గుర్తించారు. బంగ్లాదేశ్ ఎం.పీ హత్య

తరువాత హుసేన్ నేపాల్ కు పారిపోయారు. **(NSD)**

----------

**FRENCH OPEN**

పారిస్ లో జరుగుతున్న  ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ – ఫైనల్స్ లో స్పెయిన్ కు చెందిన క్యార్లస్ అల్కరజ్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరేవ్ తో తలపడనున్నారు. 21 సంవత్సరాల అల్కరజ్ మూడవ గ్రాండ్ స్లామ్ టైటిల్ గెలవాలని ఉవ్విళూరుతుండగా 27 ఏళ్ళ జ్వెరేవ్ కు ఇది మొట్టమొదటి ఫైనల్ మ్యాచ్. నిన్న జరిగిన మహిళల సింగిల్స్ లో పోలండ్ కు చెందిన ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి ఐగా స్వియాటెక్, ఇటలీకి చెందిన జాస్మిన్ పాలోని పై 6-2, 6-1 తేడాతో గెలుపొందింది.   **(NSD)**

----------

**FUR REV T20 CRICKET WORLD CUP 2024**

T20 ప్రపంచ కప్ లో భారత్, పాకిస్తాన్ జట్లు. ఉత్కంఠభరితమైన పోరుకు సిద్ధమయ్యాయి. న్యూయార్క్ లోని నాసే కౌంటీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈరోజు జరిగే రెండో గ్రూప్ ఏ మ్యాచ్ లో భారత్ జట్టు పాకిస్తాన్ తో తలపడనుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ  కెప్టెన్సీలో ఇప్పటికే ఐర్లాండ్ పై ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారత్ పటిష్టమైన స్థితిలో ఉంది. అటు డల్లాస్ లో జరిగిన మ్యాచ్ లో అమెరికా చేతిలో ఓటమిపాలైన పాకిస్తాన్ జట్టు ఎట్టి పరిస్థితుల్లోనూ నెగ్గాలన్న పట్టుదలతో ఉంది.

మరోవైపు రాత్రి పదిన్నరకు యాంటిగ్వాలో జరిగే గ్రూప్ పి మ్యాచ్ లో ఒమాన్ జట్టు స్కాట్లాండ్ తో ఆడుతుంది. ఇక గయానాలో ఈ ఉదయం జరిగిన గ్రూప్ సి మ్యాచ్ లో వెస్టిండీస్ జట్టు ఉగాండాపై 134 పరుగుల తేడాతో విజయం సాధించింది. **(NSD)**

----------

**Kerala Trawling Ban**

కేరళ తీర ప్రాంతంలో మోటార్ బోట్ల ద్వారా చేపలు పట్టడంపై నిషేధం ఈ అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానుంది. జూలై 31వ తేదీ వరకు 52 రోజుల పాటు ఈ నిషేధం అమల్లో ఉంటుంది. అయితే సాధారణ పడవల ద్వారా పాత పద్ధతుల్లో చేపలు పట్టే వారికి ఈ నిషేధం

వర్తించదు. నిషేధం అమల్లో ఉన్నంతకాలం ఓడరేవులు, చేపలు నిల్వ చేసే ప్రాంతాల్లో డీజిల్ బంకర్లను మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. (NSD)

----------

**MS : SAPNA FSP-I 09.06.2024**

**UP - PAPER LEAK LAW**

Uttar Pradesh government will bring a new law to deal with the cases of paper leak.

Addressing high level meeting with the heads of the recruitment commissions of the state yesterday in state capital Lucknow, Chief Minister Yogi Adityanath emphasized that anarchic activities like paper leaks or solver gangs are unacceptable and stringent actions must be taken in such crimes, setting a precedent. He said that it is imperative to enact strict laws to address such criminal activities promptly.

In a slew of measures to improve the conduct of recruitment exams, CM Yogi announced that only govt or funded educational institutions will serve as examination centres which will now have CCTV cameras in every room. The examination centres will be in urban areas only.

He asked the commissions to be in touch with the highest officers of the state as well as the special task force during each stage of recruitment process. Emphasizing the need for elaborate change in the whole process Yogi Adityanath asked them to use different agencies for paper setting and other stages of the recruitment process.

The CM said that state govt is dedicated to safeguarding the interests of the youth, valuing their hard work, merit, and talent.

Yogi Adityanath has also asked officials to expedite the selection process for vacant posts in various departments and maintain the sanctity of the recruitment process. Emphasizing the need for integrity, transparency, and confidentiality in selection examinations, the CM stressed comprehensive improvements in the selection processes and instructed to ensure the timeliness of these processes.

**<><> SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/0736 HRS**

**MS : SAPNA FSP-I 09.06.2024**

**SIKKIM-SWEARING**

In Sikkim, the swearing-in ceremony of Prem Singh Tamang as Chief Minister and his Council of Ministers will be held at 4 PM tomorrow, at Paljor Stadium in Gangtok. Governor Lakshman Prasad Acharya will administer the oath of office and secrecy to Mr. Tamang and his Council of

Ministers. The SKM chief Tamang will take oath for the second term.

In light of the swearing-in ceremony, all government and private schools, colleges, and academic institutions within Gangtok Municipal Corporation area will remain closed tomorrow. This decision aims to accommodate the security arrangements and vehicle movement restrictions in the area.

It may be noted that Mr. Tamang, leading the Sikkim Krantikari Morcha (SKM), retained power for a second term with a significant majority, winning 31 out of 32 seats in the Sikkim Legislative Assembly Elections, 2024. The Sikkim Democratic Front (SDF) secured just one seat, with its President and former Chief Minister Pawan Chamling being defeated in both the seats he contested.

**<><> DILLI RAM DULAL/GANGTOK/0930 HRS**

**MS : SAPNA FSP-I 09.06.2024**

**KERALA TRAWLING BAN**

In Kerala, trawling operations by mechanised boats along the State's coast will come to a standstill from midnight tonight, with the enforcement of the 52-day ban on fishing activities. It will remain in force till the 31st of next month.

Traditional inboard fishing vessels have been exempted from the purview of the ban. Diesel bunkers at harbours and fish landing centres will remain closed for the entire ban period.

The state government has instructed fishing vessels from other states to leave the Kerala coast before midnight. Round the clock Fisheries Control Rooms have started working in coastal districts since the 15th of last month. Fishers will be provided free rations during the ban period.

The Kerala government has been enforcing the annual ban since 1988, aimed at lessening the impact of fishing activities on marine ecology. It coincides with the fish breeding season, thus contributing to the replenishment of marine fisheries resources.

**<><> RAJ MOHAN/KOCHI/0706 HRS**

**MS FSP-2 09.06.2024**

**FUR REV T20 CRICKET WORLD CUP 2024**

India and Pakistan are set for a high-stakes clash in the T20 World Cup today. Team India will face arch-rivals Pakistan in their second Group A match at the Nassau County International Cricket Stadium in New York.

The match is scheduled to start at 8:00 PM Indian Standard Time, with live streaming and telecast available in India.

India, led by Rohit Sharma, began their campaign with an emphatic eight-wicket win over Ireland. In contrast, Babar Azam's Pakistan suffered a surprising Super Over defeat to the USA in Dallas.

**Meanwhile, West Indies routed Uganda by a huge margin of 134 runs in the Group 'C' match at Providence Stadium, Guyana this morning. Following a target of 174 runs, Uganda were bowled out at a meagre score of 39 runs in 12 overs. Only one Uganda batter could reach the double figures of 13 runs, while Akeal Hosein scalped five wickets for West Indies.**

In the third match, Oman will take on Scotland in Group 'B' match at Sir Vivian Richards Stadium, North Sound, Antigua. The match is scheduled to start at 10:30 PM IST.

Last night, Australia beat England by 36 runs at Kensington Oval, Bridgetown, Barbados last night. In another match, South Africa beat Netherlands by four wickets at the Nassau County International Cricket Stadium, New York.<><><>Singhal/Net/0926 hrs

**MS FSP-I 09.06.2024**

**NTA- NEET UG**

Union Education Ministry has constituted a four-member panel to review grace marks awarded to more than 1,500 candidates in National Eligibility Entrance Test - Under Graduate (NEET-UG). Addressing a press conference, National Testing Agency (NTA) Director General Subodh Kumar Singh said that the panel will be headed by a former UPSC chairperson. The NTA DG said, the committee will submit its recommendations within a week and the results of these candidates might be revised. The results of medical/dental entrance tests were announced on June 4, and thereafter aspirants have been alleging multiple issues, demanding fresh examination. Many aspirants have also approached courts for relief on the matter. The exams recorded over 24 lakh registration and 97% attendance.

**ASHOK SHUKLA/IANS/0727**

**MS FSP-1 09.06.2024**

**RAMOJI RAO - LAST RITES**

Telangana state government has decided to conduct the last rites of Media baron Ramoji Rao, who breathed his last yesterday, with State

honours. The last rites will be held later this morning in Ramoji Film City in Hyderabad.

Andhra Pradesh government has declared June 9 and 10 as mourning days to honour the media baron. During this period, the national flag will be flown at half-mast on all official buildings across the state, and no official entertainment events will be held.

M. S. Lakshmi/Hyderabad/mAIL/0719 HRS

**MS FSP-1 09.06.2024**

**NEW PM- SWEARING-IN CEREMONY**

Prime Minister-designate Narendra Modi will take oath as the Prime Minister of India today for the third consecutive term. The new Union Council of Ministers will also be administered the Oath of Office and Secrecy by President Droupadi Murmu at Rashtrapati Bhawan today. The President had invited Mr Modi to form the new government. The swearing-in ceremony will be held at 7:15 PM in the evening.

On Friday, Mr Modi had met the President and staked claim to form the new government. An NDA delegation led by BJP President JP Nadda had also met the President and submitted a letter stating that Mr Narendra Modi had been elected leader of the BJP Parliamentary Party. Letters of support from NDA constituent parties were also handed over to the President.

Our correspondent reports that several leaders from neighbouring countries and Indian Ocean region have been invited to attend the swearing-in ceremony.

President of Sri Lanka Ranil Wickremesinghe, President of Maldives Dr. Mohamed Muizzu, Vice-President of Seychelles Ahmed Afif, Prime Minister of Bangladesh Sheikh Hasina, Prime Minister of Mauritius Pravind Kumar Jugnauth, Prime Minister of Nepal Pushpa Kamal Dahal 'Prachanda' and Prime Minister of Bhutan Tshering Tobgay will attend the ceremony.

**President of Maldives and Prime Minister of Mauritius arrived today for the ceremony in New Delhi for the ceremony. Prime Minister of Bangladesh and Vice President of Seychelles had arrived earlier .<><> Reporting Team /1013**

**MS FSP-II 09.06.2024**

**GAZA - HOSTAGES RECOVERD**

Israel has announced the successful recovery of four hostages from Hamas captivity in Gaza during an operation in Nuseirat. All four of them

were taken hostage by the Hamas terrorist organization at the 'Nova' music festival on 7th October last year. Authorities said that the four were recovered in a "complex special operation" in the central Gaza Strip. The hostages were in good medical condition, and had been transferred to the hospital for further medical examinations.

Singhal/Net/1144 hrs

**MS FSP-1 09.06.2024**

**REV. PM - RAJGHAT**

Prime Minister-designate Narendra Modi today paid homage to Mahatma Gandhi at Rajghat and **Former Prime Minister Atal Bihari Vajpayee at Sadaiv Atal** in New Delhi ahead of his swearing-in ceremony. Mr Modi also laid wreath at the National War Memorial. He will take oath as the Prime Minister for the third consecutive term today at 7:15 PM at Rashtrapati Bhawan.**<><>ADARSH/PALLAVI/1059 HRS**

**MS FSP-II 09.06.2024**

**FRENCH OPEN**

Carlos Alcaraz of Spain will take on Germany's Alexander Zverev in Men's Singles final of French Open tennis in Paris today. While the 21-year old Alcaraz is seeking his third Grand Slam title, it would be the first for 27-year old Zverev. Alcaraz has triumphed on the US Open's hard courts in 2022 and Wimbledon's grass courts in 2023, and now, he is one victory away from holding a trophy on the red clay at Roland Garros. World No. 1, Iga Swiatek of Poland lifted the women's singles title of French Open yesterday. She defeated Italy's Jasmine Paolini 6-2, 6-1. She became only the third woman in the Open era to clinch three straight French Open titles. **ASHOK SHUKLA/NET/1110**

**MS FSP-1 09.06.2024**

**WB - ARREST**

West Bengal Police has arrested another prime accused in the murder of Bangladesh Awami League MP Anwarul Azim Anar, who was found dead at a flat in Kolkata last month. The arrested accused, identified as Siam Hossain, originally hails from Burhanuddin, Bhola district in Bangladesh. Hossain had fled to Nepal following the murder of the victim Bangladesh MP.The accused was intercepted in Bangaon of North 24 Parganas district near the India-Bangladesh border.

Earlier, one Jihad Hawladar was also arrested, an alleged Bangladeshi immigrant, in connection with the case. The main accused, Akhtaru Jaman Shaheen, remains at large. Interpol has been approached to assist in locating him. Singhal/Net/1133 hrs

**********